జాతీయ తెలుగు దినపత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

**కావలెను**

ప్రజాజ్యోతి తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

**కావలసిన ప్రాంతాలు :**

**కరీంనగర్ జిల్లా :** తిమ్మాపూర్, గన్నేరువరం, వీణవంక, హుజురాబాద్ రూరల్

**రాజన్న సిరిసిల్ల జిల్లా :** వేములవాడ టౌన్, రుద్రంగి, చందుర్తి, ఇల్లంతకుంట

**పెద్దపల్లి జిల్లా :** జూలపల్లి, ఎలిగేడు, 8 ఇన్‌క్లైన్ కాలని, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి రూరల్, మంథని రూరల్

**జగిత్యాల జిల్లా :** గొల్లపల్లి, రాయికల్, మేడిపెల్లి, కథలాపూర్, ఇబ్రహీంపట్నం, ధర్మపురి, పెగడపల్లి, బుగ్గారం, సారంగాపూర్, వెల్గటూర్.

ప్రజాజ్యోతి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
సాయికృష్ణ థియేటర్ ఎదురుగా
భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
సెల్ : 83339 98076

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 14-11-2025 పేజీలు : 10

## పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా

# ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు
- ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు జమ
- 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం
- మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి), నవంబర్ 13: పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ను ప్రభుత్వం పంపిణీ చేస్తుందనిరాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి వర్యులు శ్రీధర్ బాబు బుధవారం రాత్రి మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూతమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫా లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం పరిధిలో నేడు గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు.

మిగతా 2లో...



## చివరి గింజ కొనుగోలు దాకా

# రైతులకు అండగా ఉండాలి

- ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి-రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం
- రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఖరీఫ్ సీజన్ 2025- 2026 కొనుగోళ్లపై సమీక్ష సమావేశం

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 13 (ప్రజా జ్యోతి ): ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తుల చివరి గింజ కొనుగోలు వరకూ రైతులకు అధికారులు అండగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025- 2026 వరి, పత్తి, మక్కల కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.

మిగతా 5లో...

## భవిత సెంటర్ పెండింగ్ పనులు

# వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్-13:- భవిత సెంటర్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవితా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిగతా 4లో...

# రాష్ట్ర స్థాయి క్రీడాలకు టేకుర్తి మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

**ఇల్లందకుంట,నవంబర్13 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ క్రీడా ప్రాంగణంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షాట్ పుట్ లో టేకుర్తి మోడల్ కళాశాల విద్యార్థి నరసింహ రాజ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ కి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఐలయ్య తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదివే నరసింహ రాజ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో షాట్ పుట్ లో రెండవ స్థానం సాధించి నేడు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారాజుని ఇన్చార్జి ప్రిన్సిపాల్ తిరుపతి,పిడినూనె రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.



# నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహణ

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేడుకల పై పత్రికా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-13:**నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చేపట్టిన వేడుకల పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా 763 గ్రామాలలో యూనిటీ మార్చ్ నిర్వహిస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యూనిటీ మార్చ్ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు , ఎంపీ ప్రజాప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జిల్లాలోని అన్ని కళాశాలలకు యూనిటీ మార్చి పై సమాచారం అందించి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. యూనిటీ మార్చి ప్రశాంతంగా జరిగే విధంగా అవసరమైన భద్రత కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ విద్యా సంస్థల్లో ఉన్న స్కౌట్, ఎన్.సి.సి బృందాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని, నవంబర్ 15న ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల నుంచి జూనియర్ కళాశాల వరకు యూనిటీ మార్చి నిర్వహించడం జరుగుతుందని ,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ యూనిటీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారులు సురేష్,వెంకట్ రాంబాబు,కళాశాల ప్రిన్సిపల్స్ రవీందర్ రెడ్డి, నీతా రెడ్డి, సీఐ.ప్రవీణ్ కుమార్, పీటీలు ఎన్ సి సి. అధికారి ధ్రువ కుమార్, సంబంధిత అధికారులు,పాత్రికేయులు , తదితరులు పాల్గొన్నారు.



# టీ బి ముక్త భారత్ లక్ష్యంగా అవగాహన కార్యక్రమం

**ముస్తాబాద్ : నవంబర్ 13 ( ప్రజా జ్యోతి ):**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు టీ బి ముక్త భారత్ పై టీ బి చాంపియన్స్ కొల్లూరి నర్సయ్య ఆరుట్ల వెంకట్ రెడ్డి అవగాహన కల్పించారు టీ బి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు రాత్రి సమయంలో జ్వరం అధిక బరువు తగ్గడం ఆకలి మందగించడం ఛాతిలో నొప్పి దగ్గినప్పుడు రక్తం రావడం ఇలాంటి లక్షణాలు గల వారు ఎవరైనా ఉంటే వెంటనే డాక్టర్ను సంప్రదించి తెమడ పరీక్ష ఎక్స్ రే చేయించుకోవాలని అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం చిట్యాల రేణుక ఆశలు రేణుక దేవిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**-రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు**

**-ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు జమ**

**-200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం**

**-మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్ 13:**
పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ను ప్రభుత్వం పంపిణీ చేస్తుందనిరాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు అన్నారు. మంత్రి వర్యులు శ్రీధర్ బాబు బుధవారం రాత్రి మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామంలో పర్యటించి పూర్తయిన 40 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూతమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫా లోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో మంథని నియోజకవర్గం పరిధిలో నేడు గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. పేద ప్రజల ముఖాలలో సంతోషం చూస్తే తనకు చాలా సంతృప్తి కలుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తామని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల లోపు మరో మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఉగాది నుంచి నిరుపేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ, 11 లక్షల నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశామని తెలిపారు. సోమనపల్లి వద్ద 200 కోట్లతో చేపట్టిన యంగ్ ఇండియా గురుకుల పాఠశాల పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు తాళ్ళ కట్టింగ్ తో ఇబ్బందులు పడితే మన ప్రజా ప్రభుత్వం కట్టింగ్ కు స్వస్తి పలికి సన్నరకం వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 681 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి 1800 కోట్ల బోనస్ అందించామని అన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ లాభసాటి వ్యవసాయం ఎలా చేయాలి అనే అంశం పై రైతులకు శిక్షణ అందించే కార్యక్రమాన్ని చేపడతామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అడవి సోమనపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో నేడు 40 గృహ ప్రవేశాలు మంత్రి చేతుల మీదుగా జరపడం సంతోషకరమని అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి మేరకు ప్రతి సోమవారం నిధులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. అనంతరం అడవి సోమనపల్లి గ్రామంలో 3 కోట్ల 5 లక్షలతో నిర్మించనున్న సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, మంతిని రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ ,ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ఫోర్స్ లో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్ నవంబర్ 13. (ప్రజా జ్యోతి):**
నిష్ణాతులైన అధ్యాపకులచే అత్యున్నత బోధన ద్వారా బాలల భవిష్యత్తుకు బడిలోనే బీజాలు ఏర్పడతాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు.. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, మంచి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువులు చదువుకొని తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ధర్మ రక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

### వి హెచ్ పి అఖిల భారత సహ సంఘటన మంత్రి వినాయక్ రావు

**గోదావరిఖని , నవంబర్ 13(ప్రజా జ్యోతి) :** ధర్మాన్ని రక్షించడం లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని విశ్వహిందూ పరిషత్ అఖిల భారత సహ సంఘటన మంత్రి వినాయక్ రావు దేశ్‌పాండే పిలుపునిచ్చారు.గురువారం స్థానిక శారదానగర్ లోని పరిషత్ భవనంలో విశిష్ట వ్యక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారై ప్రసంగించారు.హిందు సమాజం ఆర్థికంగా,సామాజికంగా బలపడాలంటే ప్రతీ ఒక్కరూ తనువు,మనసు,ధనంతోముందుకురావాలని పిలుపునిచ్చారు.పేద హిందువులకు సహాయం చేస్తూ ధర్మరక్షణలో భాగస్వాములు కావాలని,ధర్మరక్షణ అంటే మన జీవన విధానం,మన ఆచార వ్యవహారాల రక్షణ అని పేర్కొన్నారు.అనేక పద్ధతుల్లో ధర్మాన్ని కాపాడవచ్చునని,ధర్మం కోసం సమయం కేటాయిస్తేనే మన సంస్కృతి,సంప్రదాయాలు నిలుస్తాయన్నారు.విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వి



హెచ్ పి జిల్లా అధ్యక్షులు డా.స్వరూప్ కిరణ్,నాగుల మల్యాల సత్యం,సంపత్‌యాదవ్,అడిగొప్పులరాజు,మునిగాలసంపత్,మ్యాదగోనిరవీందర్,వెంకటస్వామి,రాజేశం,లచ్చన్న,శ్రీనివాస్,లింగన్న ,దిగంబర,అజయ్,తిరుమల భవాని పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల తొలగింపు ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 13 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం (ఎం ఆర్ సి ) ఎదుట గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దేవేందర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలంలో పాఠ్యపుస్తకాలు మోసుకొస్తున్న ఆటో బోల్తా పడి విద్యార్థులు గాయపడిన ఘటనలో బాధ్యులుగా చూపిస్తూ, సమగ్ర శిక్ష ఉద్యోగులైన ఎంఐఎస్ కోఆర్డినేటర్ జి. స్వామి, కంప్యూటర్ ఆపరేటర్ శివలింగం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ డి. రాములు యాదవ్ లను టర్మినేట్ చేయాలన్న ఉత్తర్వులు గౌరవ స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గారు జారీ చేయడం చాలా బాధాకరం మరియు అన్యాయం అని అన్నారు.గత దశాబ్ద కాలంగా సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు తక్కువ వేతనాలతోనూ, విధుల్లో నిబద్ధతతోనూ వ్యవహరిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. ఇటువంటి అనూహ్య ఘటనను కారణంగా చూపి, నిర్దోషులను బాధ్యులుగా చూపడం ఉద్యోగుల్లో తీవ్ర




నిరుత్సాహం, భయాందోళన మరియు ఉద్యోగ భద్రతపై సందేహం కలిగించే పరిస్థితిని సృష్టించింది.అందువల్ల గౌరవ ఉన్నతాధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి, ఈ తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తోంది.ఈ నిరసన కార్యక్రమంలో సంఘ నాయకులు ఖయూం, రవి ,నరేష్ ,సలీం తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా నిలవాలి

**-బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి-బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి**

**-గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 13 (ప్రజా జ్యోతి):** బాల్య వివాహాల రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల నిలవాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన పేర్కొన్నారు. మిషన్ వాత్సల్యలో భాగంగా బాలల హక్కుల పరిరక్షణ, అమలవుతున్న పథకాలు, బాల్య వివాహాల నిర్మూలన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.మిషన్ వాత్సల్యలో భాగంగా బాల్య వివాహాలు, బాల కార్మికుల కేసులు, వారి హక్కుల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలు, వివిధ అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఎం చందన మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిదేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. బాల కార్మికుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వారిని సమీప విద్యాలయాల్లో చేర్పించాలని, అనాథ పిల్లలు, ఆర్థికంగా వెనుకబడిన వారి పిల్లలను రెసిడెన్షియల్ స్కూళ్లలో జాయిన్ చేయాలని సూచించారు. విద్యాలయాలు, హాస్టల్ లో గుడ్ టచ్.. బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల



వినియోగంతో కలిగే దుష్ప్రభావాలపై, 1098 హెల్ప్ లైన్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులను విద్యా ద్వారా సామాజికంగా, ఆర్థికంగా రాణించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం అందించాలని, సేవలపై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతామని, చిల్డ్రన్ హోమ్ పనులు పూర్తి చేయిస్తామని, పిల్లల సంరక్షణ, వారి హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సమావేశంలో సీడబ్ల్యూసీ చైర్మన్ అంజయ్య, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, డీ వీహెచ్ఓ రవీందర్ రెడ్డి, డీఈఓ వినోద్ కుమార్, డీఎస్పీ చంద్ర శేఖర్ రెడ్డి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జీసీడీఓ పద్మజ ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ పై అవగాహన

**కరీంనగర్ టౌన్, నవంబర్ 13( ప్రజాజ్యోతి):** స్థానిక నగరంలోని శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుజాత అధ్యక్షతన యాంటీ ర్యాగింగ్, మహిళా భద్రత మాదకద్రవ్య నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది.సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తోటి విద్యార్థులతో సోదర భావంతో ఉండాలని పేర్కొన్నారు. నేటి సీనియర్‌విద్యార్థులుఒకప్పుడుజూనియర్‌విద్యార్థులనిమరవరాదన్నారు.ర్యాగింగ్ చేసినట్టు తెలిస్తే కళాశాల నుండి డిస్మిస్ చేస్తామని తెలిపారు.కొత్తపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థులు విలువలతో ఉండాలని మాదకద్రవ్యాలు కలిగి ఉండడం, సేవించడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు.అలాంటి విద్యార్థులు శిక్షాఅర్హులు అవుతారని అన్నారు.షీ టీమ్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ పేరుతో అమ్మాయిలను ఎటువంటి వేధింపులకు గురి చేయవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ రమాకాంత్, చీఫ్ వార్డెన్ డా. నజీముద్దీన్ మున్వర్, హాస్టల్ వార్డెన్స్ డా.కృష్ణకుమార్, సావిత్రి, కేర్ టేకర్ సంధ్య, రమేష్ కామర్స్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**-కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి**

**కరీంనగర్ క్రైం,నవంబర్ 13,ప్రజాజ్యోతి:** ఎటువంటి అనుమతులు లేకుండా మండలంలో అక్రమంగా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ల యజమానులు,డ్రైవర్లను కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. గురువారం తీగలగుట్టపల్లిలోని రైల్వే గేటు వద్ద పోలీసు నిర్వహిస్తున్న తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు,ఈ సందర్భంగా సిఐ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామం సుల్తానాబాద్ మండలానికి చెందిన బొంకురి నరేష్,పున్న గంగరాజు,బొమ్మకల్ గ్రామానికి చెందిన ఏడేల్లి రాజు అనే ముగ్గురు వ్యక్తులు అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి తహసిల్దార్ ఎదుట 3 లక్షల పూచికత్తుపై బైండోవర్ చేసినట్లు తెలిపారు.



# ఘనంగా 9 వ ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ డే

**కరీంనగర్ టౌన్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి):** స్థానిక బోయివాడ శ్రీ చైతన్యపాఠశాలలో నవంబర్ 14తో పిల్లల దినోత్సవన్ని పూరస్కరించుకొని ముందస్తు గా ప్రీ ప్రైమరీ ఆటల పోటీలు నిర్వహించారు. పాల్గొని గెలుపొందిన విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాలల ఏజీఎం ఎం రాజుగారు విచ్చేసి, ఒలంపిక్ జెండాను ఎగరవేసి స్పోర్ట్స్ డే ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ న్యాలకొండ పద్మజ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఈ యొక్క స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని, 9వ అన్యువల్ ప్రీ ప్రైమరీ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొనడం తల్లిదండ్రులు అదృష్టంగా భావించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ గురుప్రీత్ కౌర్, జోనల్ పిఈటి శ్రీకాంత్, మరియు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భవిత సెంటర్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-నూతనంగా నిర్మించిన భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), నవంబర్-13:-** భవిత సెంటర్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన భవితా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన భవిత సెంటర్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవిత సెంటర్ కు కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పక్కన ఉన్న రేకుల షెడ్డు కూడా వినియోగించుకోవాలని అన్నారు . ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మండల విద్యాధికారి సురేందర్ కుమార్,



ఐ.ఈ.ఆర్.పి సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహణ

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా వేడుకల పై పత్రికా సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), నవంబర్-13:** నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ డి.వేణు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా చేపట్టిన వేడుకల పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా 763 గ్రామాలలో యూనిటీ మార్చ్ నిర్వహిస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 15న యూనిటీ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. యూనిటీ మార్చ్ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు , ఎంపీ ప్రజాప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జిల్లాలోని అన్ని కళాశాలలకు యూనిటీ మార్చి పై సమాచారం అందించి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని అన్నారు. యూనిటీ మార్చి ప్రశాంతంగా జరిగే విధంగా అవసరమైన భద్రత కల్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ విద్యా సంస్థల్లో ఉన్న స్కౌట్, ఎన్.సి.సి బృందాలు పెద్ద ఎత్తున పాల్గొనాలని,




నవంబర్ 15న ఉదయం 9.30 గంటలకు ప్రభుత్వ ఐటిఐ కళాశాల నుంచి జూనియర్ కళాశాల వరకు యూనిటీ మార్చి నిర్వహించడం జరుగుతుందని ,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, అనంతరం అదనపు కలెక్టర్ యూనిటీ మార్చ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో జిల్లా యువజన అధికారులు సురేష్,వెంకట్ రాంబాబు,కళాశాల ప్రిన్సిపల్స్ రవీందర్ రెడ్డి, నీతా రెడ్డి, సీఐ.ప్రవీణ్ కుమార్, పీటీలు ఎన్ సి సి. అధికారి ధ్రువ కుమార్, సంబంధిత అధికారులు,పాత్రికేయులు , తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తుగా జాతీయ బాలల దినోత్సవం

**సాయి మణికంఠ పాఠశాలలో ఘనంగా వేడుకలు -ఆట పాటలతో అలరించిన విద్యార్థులు**



**ధర్మారం నవంబర్13(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలంలోని సాయి మణికంఠ మోడ్రన్ హైస్కూల్ లో ముందస్తు జాతీయ బాలల దినోత్సవ వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్,మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మారం ఎంఈఓ పోతు ప్రభాకర్ హాజరయ్యారు. మొదటగా సరస్వతి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... జాతీయ బాలల దినోత్సవంమన మొదటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా జరుపుకుంటామన్నారు. ఆయన పిల్లలను ఎంతో ప్రేమించేవారు. అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటాం. పిల్లలకు విద్యార్థి దశ నుండే దేశ భవిష్యత్తును తీర్చిదిద్ది శక్తి ఉంటుందన్నారు. ప్రతి బాలుడిలో ఒక గొప్ప ప్రతిభ దాగి ఉంటుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి గురువులు చెప్పే పాఠ్యాంశాలు,సందేశాత్మక మాటలు శ్రద్ధగా విని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. సాయి మణికంఠ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలు అథ్లెటిక్స్ లో అరుణ్, ఎస్జిఎఫ్ హ్యాండ్ బాల్ లో విష్ణువర్ధన్,సబ్ జూనియర్ బాక్సింగ్ లో కౌశిక్ విజేతలుగా నిలిచారు. వారికి ఎంఈఓ ప్రభాకర్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్,పథకాలు అందజేశారు. విద్యార్థులు రకరకాల వేషాధారణలో ఆటపాటలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ సభ కరపత్రాలు ఆవిష్కరణ



**ధర్మారం,నవంబర్13(ప్రజా జ్యోతి న్యూస్):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జస్టిస్ బిఆర్ఆర్ గవాయిపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్17న చలో ఢిల్లీలోని జంతర్ మంతర్ లో తలపెట్టిన చలో ఢిల్లీ ఆత్మగౌరవ సభ కరపత్రాలు పెద్దపల్లి జిల్లా వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించినట్లు ధర్మారం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఇరుగురాల మహేష్ తెలిపారు. ఈ మహాసభకు భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు భారీగా తరలి రావాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏపూరి. వేంటేశ్వరరావు,పెద్దపల్లి ఇంచార్జీ ఏక్ శంకర్ మాదిగ,ధర్మారం మండలం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ ఇరుగురాల మహేష్,కో కన్వీనర్ నేరువట్ల అభిలాష్ పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలో ప్రథమ బహుమతి సాధించిన జడ్పిహెచ్ఎస్ విద్యార్థి



**చొప్పదండి, నవంబర్ 13(ప్రజాజ్యోతి):** హైదరాబాదులో టిబిసాట్, టి ఎస్ జి హెచ్ ఎం ఏ ఆధ్వర్యంలో జోనల్ లెవెల్ కాంపిటీషన్ లలో రాజన్న సిరిసిల్ల జోన్ ప్రథమ స్థానాన్ని సాధించింది. కరీంనగర్ జిల్లా నుంచి జెడ్పిహెచ్ఎస్ ఆర్నకొండకు చెందిన పదవ తరగతి విద్యార్థి సిహెచ్. శ్రీహర్షిత్ కుమార్ జిల్లా తరఫున రాజన్న సిరిసిల్ల జోన్ నందు ప్రాతినిధ్యం వహించారు. క్విజ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతిని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా శ్రీహర్షిత్ కుమార్ స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్, సాంఘిక ఉపాధ్యాయులు లక్ష్మణ్ కుమార్ విద్యార్థిని అభినందించారు.

# 16న రామగిరిలో టీపీయూఎస్ జిల్లా కమిటీకి ఎన్నిక

**రామగిరి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి) :**పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 16న రామగిరి మండల కేంద్రం సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ లో నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, జిల్లా ఎన్నికల అధికారి చిలుక శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.



పెద్దపెల్లి జిల్లాలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘ సభ్యత్వం తీసుకున్న కేంద్ర, రాష్ట్ర, పబ్లిక్ సెక్టార్ సంస్థల పద్మశాలి ఉద్యోగులు ఈనెల 16 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లాలోని రామగిరి మండల కేంద్రం (మంథని-పెద్దపల్లి-గోదావరిఖని కూడలి) సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఆవరణలో జరిగే జిల్లా కమిటీ ఎన్నికలకు సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు 23 మంది కార్యవర్గ కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# చివరి గింజ కొనుగోలు దాకా రైతులకు అండగా ఉండాలి

**-ఎక్కడా ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలి-రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం**

**-రైతు సంబంధిత పథకాలకు లక్ష కోట్లకు పైగా వ్యయం-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్-ఖరీఫ్ సీజన్ 2025- 2026 కొనుగోళ్లపై సమీక్ష సమావేశం**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ - 13 (ప్రజా జ్యోతి ):** ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఉత్పత్తుల చివరి గింజ కొనుగోలు వరకూ రైతులకు అధికారులు అండగా ఉండాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. ఖరీఫ్ సీజన్ 2025- 2026 వరి, పత్తి, మక్కల కొనుగోళ్లపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ముందుగా జిల్లాలో 4,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ అధికారులు అంచవేశారని, దాదాపు 3లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఐకేపీ 156, పీఏసీ ఎస్ 72, డీసీఎంఎస్ 1, మెప్మా ఆధ్వర్యంలో 7 మొత్తం 236 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, సీసీఐ ఆధ్వర్యంలో ఐదు కొనుగోలు కేంద్రాలు, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలుకు రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని వెల్లడించారు. 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం, 17 వేల క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్ల చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వచ్చే ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని సహకరించాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ఆన్లైన్ చేసి రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని సూచించారు. లారీల కాంట్రాక్టర్లు తాము అగ్రిమెంట్ ప్రకారం వాహనాలు అందుబాటులో పెట్టి, రైతులకు ఇబ్బంది కాకుండా చూడాలని, రవాణా శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సీఎంఆర్ ఇవ్వాలని, బ్యాంక్ గ్యారంటీ చెల్లించాలని సూచించారు. రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కౌలు రైతులు, ఇతర రైతుల వివరాలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వారు పంట ఉత్పత్తులు విక్రయించుకోవడంలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. పంటల నమోదు ఆన్లైన్లో పక్కాగా చేయాలని తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీసీఎస్ఓ చంద్ర ప్రకాశ్ ఆయా శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ అధికారులు, లారీ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 17న రామగుండానికి ఎస్సీ, ఎస్టీ కమిషన రాష్ట్ర చైర్మన్ రాక

**-దళితుల సమస్యలపై నేరుగా ఫిర్యాదు చేయవచ్చు**

**-ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సంకనపల్లి లక్ష్మణ్**




**సుల్తానాబాద్, నవంబర్ 13:( ప్రజా జ్యోతి):** ఎస్సీ, ఎస్టీ ప్రజల సమస్యల పరిష్కారానికి మరో మంచి అవకాశం రానుంది. ఈ నెల 17న ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్తో పాటు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రామగుండంఎన్టీపీసీగెస్ట్హౌస్కి విచ్చేస్తున్నారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారు ప్రజల ఫిర్యాదులను స్వీకరించనున్నారు.భూమి సమస్యలు, ప్రభుత్వ అధికారులు దురుసుగా వ్యవహరించిన ఘటనలు, గ్రామాల్లో దళితులను అంటరానివారిలా చూసే పరిస్థితులు, రిజర్వేషన్లకు సంబంధించి ఎదురవుతున్న వివక్ష ఇలా ఎస్సీ ఎస్టీ వర్గాలకు సంబంధించిన ఏ అంశమైనా నేరుగా కమిషన్ ఎదుట ఫిర్యాదు చేయవచ్చు.ఈ అవకాశాన్ని ఎస్సీ ఎస్టీ ప్రజలు తప్పక వినియోగించుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు సంకనపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ “దళితులు ఎదుర్కొంటున్న అన్యాయాలు, హక్కుల సమస్యలను నేరుగా కమిషన్ ముందు ఉంచితే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. అందరూ తమ సమస్యలతో 17న హాజరుకావాలి” అని కోరారు.

# అనుమతి లేని క్లినిక్ ని తనిఖీ చేసిన అధికారులు

**జమ్మికుంట, నవంబర్13( ప్రజాజ్యోతి )::** జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ పేరుతో నడుస్తున్న క్లినిక్ ను గురువారం హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేశారు. ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నారని చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్ ను నడుపుకోవాలని క్లినిక్ మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో రాజేందర్ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన వధూవరులను కలిసిన స్థానిక ప్రముఖులు



**ముస్తాబాద్: నవంబర్ 13( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలం రామలక్ష్మణ పల్లె మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి ప్రజా ప్రతినిధులు సంఘ సభ్యులు స్నేహితులు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాప్స్ క్యాబ్ చైర్మన్ వివాహ వేడుకలకు హాజరు



**ముస్తాబాద:నవంబర్ 13 ( ప్రజా జ్యోతి ):** సహకార సంఘం వైస్ చైర్మన్ మెరుగు రాజేష్ గౌడ్ కుమారుని వివాహ వేడుకకు న్యాప్స్ క్యాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు హాజరయ్యారు ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు వివాహ వేడుకలో ప్రాంతీయ ప్రజా ప్రతినిధులు సంఘ సభ్యులు స్నేహితులు బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై పోలీసుల ఉక్కుపాదం

**కరీంనగర్ క్రైం,నవంబర్ 13,ప్రజాజ్యోతి:** నగరంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు.గురువారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో నెంబర్ ప్లేట్స్ లేని 60 వాహనాలను అధికారులు పట్టుకున్నారు,అనంతరం నెంబర్ ప్లేట్స్ బిగించి జరిమానాలు విధించారు,ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ కరీం ఉల్లాహ్ ఖాన్ మాట్లాడుతూ నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని ఈ వాహనాలు అక్రమ కార్యకలాపాలకు ఉపయోగపడే అవకాశం ఉందన్నారు,ఎవరైనా నెంబర్ ప్లేట్లు తొలగించినా, కప్పి ఉంచినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వాహన యజమానులు చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ నంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలని,లేకపోతే జరిమానాలు,వాహనాల స్వాధీనం వంటి చర్యలు తప్పవని సిఐ తెలిపారు.



# విద్యా రంగంలో వినూత్న కార్యక్రమాలు భేష్

**- కార్యక్రమాలను "సి ఎం దృష్టికి తీసుకెళ్తా**

**-రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యేలా చూస్తా.- పైలెట్ ప్రాజెక్టు కింద 200 మండలాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూళ్ళు**

**-ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు నిర్వహణ-అధునాతన సౌకర్యాలతో అద్భుతంగా నిర్వహణ**

**-తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి**



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 13( ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాలో కలెక్టర్ పమేలా సత్పతి నేతృత్వంలో విద్యా రంగ అభివృద్ధికి చేపట్టిన వినూత్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి ప్రశంసించారు. దాదాపు 20 అంశాలపైగా విద్యారంగా అభివృద్ధికి ప్రత్యేకంగా వినూతన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్న జిల్లా జిల్లా కలెక్టర్ ను ప్రత్యేకంగా అభినందించారు. గురువారం సాయంత్రం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి చేపట్టిన సంస్కరణలు, వినూతన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులతో ఆకునూరి మురళి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగా అభివృద్ధి కి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను ఒక్కొక్కటి పవర్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆకునూరు మురళికి వివరించారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ఆధ్యాంతం ఆకట్టుకుంది. విద్యా కమిషన్ చైర్మన్ ప్రత్యేకంగా ఒక్కొక్క అంశంపై క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నీ అభినందించారు. పాఠశాలల్లో బుధవారం బోధన స్నేహిత, కాన్షియస్ క్లబ్ ల ఏర్పాటు, ట్రాఫిక్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, విటమిన్ గార్డెన్స్ ఏర్పాటు, ఇండియన్ సైన్ లాంగ్వేజ్, గణితము సైన్సు ఒలంపియాడు, టెట్ ఎడ్ సమ్మర్ క్యాంప్స్ తో పాటు వివిధ రకాల వినూతన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కరీంనగర్ జిల్లాలో అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతూ మంచి ఫలితాలు సాధించడం పట్ల విద్యా కమిషన్ చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో పాఠశాలల పనితీరు విద్యార్థుల హాజరు ఫలితాలు ఉపాధ్యాయుల వివరాలు హాజరు శాతం అన్ని విషయాలను సమగ్రంగా జిల్లా కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి రాష్ట్ర వ్యాప్తంగా వినూత్న కార్యక్రమాలు అమలయ్యేలా తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఒక విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 200 మండలాల్లో మండలానికి ఒకటి చొప్పున తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని వెల్లడించారు. ఐదు ఎకరాల స్థలంలో కార్పొరేట్ స్థాయిలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయనున్నారని ఇందులో అన్ని వసతులు కార్పొరేట్ స్థాయిలో ఉంటాయని వివరించారు. ఒకే చోట ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు చదువుకునేలా ఆటపాటలతో ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ పేరిట వీటిని ముఖ్యమంత్రి ఏర్పాటు చేస్తున్నారని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విప్లవాత్మక కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ఆకట్టుకునే రీతిలో ముందుకెళ్తున్నారని తెలిపారు. మొదట 200 మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఒక్కొక్క స్కూలుకు దాదాపు పది నుంచి పదిహేను కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని విద్యార్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**కరీంనగర్జిల్లాకుమంచిపేరువచ్చేలాకష్టపడుతున్నాం:**విద్యారంగా అభివృద్ధికి పకడ్బందీ చర్యలుకలిసికట్టుగా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్ జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి పకడ్బందీగా పనిచేస్తున్నామని విద్యాశాఖ అధికారులతో కలిసి సమిష్టిగా కృషి చేస్తున్నామని మంచి ఫలితాల సాధనకు తమ వంతు బాధ్యతగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాకు విద్యారంగంలో మంచి పేరు వచ్చేలా కష్టపడి పని చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో విద్యరంగా అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలపై విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళికి సమగ్ర పవర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తు న్నామని తెలిపారు. మంచి ఫలితాలు సాధించేలా వారిని అన్ని అంశాల్లో మోటివేట్ చేస్తున్నామని వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు మంచి విద్యను అందిస్తే రాబోయే కాలంలో భవిష్యత్తులో మంచి లక్ష్యాన్ని సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు చిన్నప్పటి నుంచే వారిని అన్ని రంగాల్లో తర్ఫీదిస్తున్నామని వివరించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ఇందుకు ప్రత్యేకంగా సహకరిస్తున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష కార్యక్రమంలో డిఇఓ మొండయ్య క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, జిల్లా సైన్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీనివాసు జెండర్ కోఆర్డినేటర్ కృపారాణి డి సి ఈ బి సెక్రటరీ భగవంతయ్య ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రవీందర్, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చల్లూరు పాఠశాల సందర్శన..**వీణవంక మండలం చల్లూరు గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులను వివరాలు తెలుసుకున్నారు. విద్యా బోధన తోపాటు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చక్కని విద్య బోధిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న బోధన బాగుందని విద్యార్థులు చక్కని ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. పాఠశాల సువిశాలమైన స్థలంలో బాగుందని కమిషన్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే డీఈఓ మొండయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రభాకర్ మృతి పై మంత్రి అడ్లూరి సంతాపం



**ధర్మారం,నవంబర్13(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం ఏఎంసీ మాజీ చైర్మన్, మాజీ వైస్ ఎంపీపీ నార ప్రభాకర్ బుధవారం రాత్రి మృతి చెందాడు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం సాయంత్రం ప్రభాకర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆధార్ కు ఆదరణ ఎప్పుడో

**మూడేళ్లగా పనిచేయని ఆధార్ సెంటర్.**



**కోనరావుపేట:నవంబర్.13(ప్రజాజ్యోతి)**కొనరావుపేట మండలకేంద్రంలో ఏర్పాటు చేసినఆధార్ నమోదు కేంద్రం కొన్నిరోజులుగా పనిచేయకపోవడంతో అన్ని గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు మూడేళ్లుగా మూసి ఉండడంతో ఆధార్ సేవలకోసం మండల ప్రజలు అవస్థ లు పడుతున్నారు. మండలంలోని 28 గ్రామాలకు కలిపి ఒకే ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యా లయం పక్కన ఏర్పాటు చేసిన ఈ సెంటర్ లో అన్ని గ్రామాల ప్రజలకు ఆధార్ సేవలు అందుతుండేవి. , ఆధార్ నమోదు, ఆధార్ లో చిరునామా, వయస్సు, పేరులో తప్పులు జిల్లా కేంద్రం మార్పిడి తదితర అన్ని రకాల సేవలు అం దుతుండేవి. 2022 మార్చినుంచి ఆధార్ సేవలునిలిచిపోయాయి. ప్రతి రోజూ వివిధ గ్రామాల నుంచి ప్రజలు వచ్చి తిరిగి వెళ్తున్నారు. **ఆధార్ కు సేవలు కరువు.**2015 ముందుకంటే ఆధార్ గుర్తింపుకార్డు పొందిన వారు యూఐడీఏఐ ఆదేశాల ప్రకారం సంబంధిత పత్రాలతో తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలి. 15 ఏళ్ల చిన్నారులు బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలి. ఇందుకోసం సదరు వ్యక్తులు ఆధార్ నమోదు కేం ద్రానికి వెళ్లాలి. ఉమ్మడి జిల్లా పేరును మార్చి నూతన జిల్లా చేర్చాలంటే ఆధార్ సెంటర్ కు వెళ్లాలి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వస్తే ఆధార్ సెంటర్ మూసేసి ఉంటుంది. **మూడేళ్లగా తిప్పలు..**కోనరావుపేట మండలంలో గత 36 నెలలుగా ఆధార్ సెంటర్ పని చేయకపోవడంతో జిల్లా కేంద్రానికి వెళ్లి ఆధార్ ను సరి చేసుకుంటున్నారు కొందరు పిల్లలకు ఆధార్ కోసం ఇక్కట్లు పడుతూ జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు రోజు గ్రామాల నుంచి రావడం, తాళంవేసి ఉండడంతో తిరిగి వెళ్లిపోవడం జరుగుతుంది ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆధార్ కేంద్రని వినియోగంలోకి తీసుకురావాలని మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ప్రభుత్వాన్ని కోరుతున్నారు.డిసెంబర్ నుండి కొనసాగుతుంది.**తాహసిల్దార్ వరలక్ష్మి:**డిసెంబర్ లో ఆధార్ సేవలను పునరుద్ధ రిస్తాం. కొన్ని కారణాలతో మండలకేంద్రం లోని ఆధార్ నమోదుకేంద్రం సేవలను నిలిపి వేశారు డిసెంబర్ లో సేవలు ప్రారంభమవుతాయి.

## యాసంగి పంటల ప్రణాళికపై అవగాహన సదస్సు

**చొప్పదండి, నవంబర్ 13(ప్రజా జ్యోతి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధన స్థానం కరీంనగర్ ఆద్వర్యంలో దత్తత గ్రామమైన చొప్పదండిలో గురువారం యాసంగి పంటల ప్రణాళిక పైన అవగాహన సదస్సు నిర్వహించారు. దత్తత గ్రామ ఇంచార్జి డా . ఇ. రజినీకాంత్ మాట్లాడుతూ జీరో టిల్లెజ్ మొక్కజొన్న సాగు వివరాలు తెలిపారు. ప్రధాన శాస్త్రవేత్త, హెడ్ డా. బి. రామ ప్రసాద్ మాట్లాడుతూ ఆరుతడి పంటలు వేసుకోవాలని, పంటల వైవిధ్యత, పంట మార్పిడి, ముఖ్యమైన పంటలలో పురుగులు, చీడపీడల నివారణ చర్యల గురించి వివరించారు. శాస్త్రవేత్త డా. జి. ఉషారాణి మొక్కజొన్నలో నూతన రకాల గురించి సూచనలు చేశారు. మండల వ్యవసాయ అధికారి వంశీ కృష్ణ మాట్లాడుతూ రైతు వేదిక కార్యక్రమాల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. సదస్సు అనంతరం శివ శంకర్ రెడ్డి ప్రత్తి పంట పరిశీలించిన అనంతరం పంటలో గులాబీ రంగు పురుగులను గమనించారు. ప్రొఫెనోఫోస్ ఏ 2 మి. లీ. లీ లేదా క్లోర్పిరీఫోస్ ఏ 2.5 మి. లీ. లీ నీటికి కలుపుకొని పిచికారీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి రమ్యజ్యోత్స్న, రైతులు పాల్గొన్నారు.



# స్పైల్ డీజీ స్కూల్ యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేయాలి

## పిడిఎస్ యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్



**జమ్మికుంట, నవంబర్13( ప్రజాజ్యోతి ):** వరంగల్ లోని స్పైల్ డీజీ పాఠశాల యాజమాని శ్రీనివాస్ వర్మను తక్షణమే అరెస్టు చేయాలని పిడిఎస్ యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాటి రాణా ప్రతాప్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పిడిఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ లపై స్కూల్ యాజమాన్యం దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయంలో మండిపడ్డారు. డిసెంబర్ 10, 11, 12వ తేదీల్లో వరంగల్ లో జరిగే పిడిఎస్ యూ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ప్రచార క్యాంపెయిన్ కు వెళ్లిన పిడిఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్, మర్రి మహేష్ లను దుర్భాషలాడుతూ, తీవ్రంగా గాయపరచడం దుర్మార్గమన్నారు. యాజమాన్యమే విద్యార్థి నాయకులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపించదానికి తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. 50 సంవత్సరాల పోరాట చరిత్ర విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్ యూ కు ఉందన్నారు. అక్రమ కేసులు జైలు నిర్బంధాలతో విప్లవ విద్యార్థి ఉద్యమాన్ని నిలువరించాలనుకుంటే అది వారి అవివేకం అవుతుందన్నారు. చేసిన దాడికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీనివాస్ వర్మను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ రేపు జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు.

# సీపీఐ ముగింపు సభ కరపత్రం ఆవిష్కరణ



**వేములవాడ, నవంబర్ 14:** ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న జరిగే సిపిఐ పార్టీ వందేళ్ల ముగింపు సభను విజయవంతం చేయాలనినియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వేములవాడలో మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ముగింపు సభ కరపత్రం ఆవిష్కరించారు. దీనికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సుదర్శన్ విచ్చేశారు. ఈ సందర్భంగా కాదారి రాములు మాట్లాడుతూ ఈ నెల 16,17వ తేదీలలో వేములవాడకు వస్తున్న సీపీఐ పార్టీ బస్సు జాతాకు కార్మికులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 100 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో వేలాది ఎకరాల భూములు పంచిన ఘన చరిత్ర సీపీఐ పార్టీ దని, పేదల హక్కుల కోసం నిరంతరం పాటుపడే పార్టీ అని చాటి చెప్పారు. ఈ ర్యాలీలో పాల్గొంటు, బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడాతో పాటు 40 దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎల్ల దేవరాజు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కేవి అనసూర్య, వేములవాడ రూరల్ మండల కార్యదర్శి శ్రీరాముల నర్సయ్య, పెంట మల్లయ్య, వావిలాల నర్సయ్య, గూడెం కనకయ్య, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు జడ్జికి బార్ అసోసియేషన్ సత్కారం

**వేములవాడ, నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఫాస్ట్ ట్రాక్, ఫోక్సో కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన రాధిక జైస్వాల్ ని గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందంఆధ్వర్యంలోకార్యవర్గంమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జడ్జిని శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాజన్న లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గద్దం సత్యనారాయణ రెడ్డి, కటకం జనార్ధన్, నాగుల సంపత్ కుమార్, బొజ్జ మహేందర్, గుజ్జె మనోహర్, గుడిపల్లి మహేష్ కుమార్, రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, అన్నపూర్ణ ఉన్నారు.



# ఆర్టీసీ బస్ స్టాండ్ లో పోలీసుల విస్తృత తనిఖీలు

**కరీంనగర్ క్రైం,నవంబర్ 13,ప్రజాజ్యోతి:**ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన దృష్ట్యా, నగర ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ముందస్తు భద్రతా చర్యలలో భాగంగా గురువారం రాత్రి కరీంనగర్ బస్ స్టాండ్,కార్గోలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఎంటల్ డిటెక్టర్లు, బాంబు,డాగ్ స్క్వాడ్ బృందాల సహాయంతో కార్గోలో పార్సల్లతో పాటు అనుమానాస్పద వస్తువులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కార్గో సర్వీస్ సెంటర్లు పరిశీలించి పంపబడుతున్న పార్శిళ్ల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నగర ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావద్దని పోలీసులభద్రతాచర్యలకుపూర్తిగాసహకరించాలనికోరారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా సంఘటనలు ఏవైనా దృష్టికి వస్తే,తక్షణమే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసు స్టేషన్లో సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.



# పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అల్పాహారం అందించిన శ్రీ గీత

**తిమ్మాపూర్ నవంబర్ 13 ( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన కొంపెల్లి శాంతికుమార్ హిమజ రిపోర్టర్ తిమ్మాపూర్ మండలం దంపతుల పెద్ద కూతురు శ్రీ గీత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాను చదువుకొనే పాఠశాలలో విద్యార్థులకు అల్పాహారం అందించి తోటి విద్యార్థులతో కలిసి పుట్టినరోజును ఆనందంగా చేసుకోవడం జరిగింది. అనంతరం ఇంటి వద్ద ఫ్యామిలీ మెంబర్స్ తో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో నానమ్మ తాతయ్య కొంపెల్లి యశోద రాజయ్య ,కొంపెల్లి హనుమంతు , రవళి సతీష్ కుమార్, సహస్ర, తన్విసాత్విక్, రాజేశ్వరి శంకర్, గణేష్, పద్మిని, తిరుమల,ఎల్లం మహేశ్వరి, అమ్మమ్మ లక్ష్మి, మహేందర్ చందన, రమేష్ శివాని, కృతిక, మణిష్, అపర్ణ, అన్విత్, మణిదీప్,మనోజ్ఞ, తదితరులు పాల్గొన్నారు.



# జీవితంపై విరక్తితో వృద్ధురాలు ఆత్మహత్య

**జమ్మికుంట, నవంబర్13( ప్రజాజ్యోతి ):**గత కొంతకాలంగా కడుపునొప్పిని భరించలేక బాధపడుతూ జీవితం పై విరక్తితో బావిలో దూకి వృద్ధురాలు మృతి చెందిన ఘటన జమ్మికుంట మండలంలో చోటు చేసుకుంది. పట్టణ సిఐ రామకృష్ణ తెలిపిన ప్రకారం.. సైదాబాద్ కి చెందిన ముప్పే రాధమ్మ (68) కొన్ని రోజులుగా కడుపునొప్పి, జ్వరంతో బాధపడుతూ బుధవారం ఇంట్లో నుండి వెళ్ళిపోయింది. కోరపల్లి వ్యవసాయ బావిలో గురువారం ఉదయం మృత దేహం కనిపించినట్లు కుమారుడు ముప్పే తిరుపతి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



# ఆకస్మిక మరణం ఎస్బిఐ ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ 13 (ప్రజా జ్యోతి) :** గర్లకుర్తి గ్రామానికి చెందిన యువకుడు కొండి శ్రీనివాస్ ఆకస్మిక మరణంతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కొండి శ్రీనివాస్ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో స్మార్ట్ స్కాలర్ అనే పాలసీ తీసుకోవడం జరిగిందని ఎస్బిఐ అధికారి మంత్రి రాంప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ పాలసీకి గాను రెండు సంవత్సరాల ప్రీమియం చెల్లించడం జరిగిందని, ఆక్సిడెంట్ జరగడం వల్ల అతని కుటుంబానికి 20 లక్షల బీమా సొమ్ము వెంటనే అందించడం జరిగిందన్నారు. అతనూ కట్టవలసిన మూడు కిస్తీలను ఎస్బిఐ లైఫ్ కంపెనీ చెల్లిస్తుందని, తద్వారా 25వ సంవత్సరం నాడు పాపకు మెచ్యూరిటీ అమౌంట్ అందుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ శాఖ అభివృద్ధి అధికారి మంత్రి రాంప్రసాద్, ఏజెంట్ వలుస చంద్రశేఖర్ గారు ఇతర శాఖ సిబ్బంది పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి అధికారి మంత్రి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భవిష్యత్ భద్రత కోసం జీవన బీమా తప్పనిసరిగా చేయించుకోవాలి. ఇలాంటి పథకాలు కుటుంబానికి అవస రమైన సమయంలో అండగా నిలుస్తాయి. ఆకస్మిక మరణం, అనారోగ్యం లేదా ప్రమాదం వంటి సందర్భాల్లో ఈ బీమా ఎంతగానో తోడ్పడుతుంది అని తెలిపారు. అలాగే ఏజెంట్ వలుస చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ సహాయం ద్వారా కొండి శ్రీనివాస్ కుటుంబానికి కొంత ఆర్థిక భరోసా లభించింది. గ్రామీణ ప్రజలు కూడా బీమా పథకాలపై అవగాహన పెంచుకుని, తమ కుటుంబ భవిష్యత్తు సురక్షితం చేసుకోవాలి. బీమా చేయించుకోవడం వల్ల ఎప్పుడైనా జరిగే అనుకోని సంఘట నలలో కుటుంబానికి పెద్ద ఆర్థిక అండగా ఉంటుంది అని పేర్కొన్నారు.



# అన్నదాతకు -అండగా- కాంగ్రెస్ -ప్రభుత్వం



కాల్వ శ్రీరాంపూర్. నవంబర్. 13 (. ప్రజా జ్యోతి): రైతులకు. ప్రభుత్వం. అండగా ఉండి. అన్ని విధాల ఆదుకుంటుందని. పెద్దపల్లి. శాసనసభ్యులు .చింతకుంట. విజయరామరావు. సూచించారు. కాల్వ శ్రీరాంపూర్ .మండలంలోని. మీర్జంపేట్. వెన్నంపల్లి. గ్రామాల్లో గల. వరి .కొనుగోలు కేంద్రాలను. గురువారం. గురువారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో. మాజీ .ఎం. పి. పి. గోపగోని సారయ్య గౌడ్. వ్యవసాయ. మార్కెట్. చైర్మన్. రామిడి .తిరుపతిరెడ్డి. సింగిల్ విండో చైర్మన్ చదువు. రామచంద్రారెడ్డి. మాజీ ఎం.పీ. టీ.సి .పోచల సదానందం గౌడ్.మాజీ .ప్రజా .ప్రతినిధులు. డైరెక్టర్లు. రైతులు .తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ లీక్ అయి వంటిల్లు లో అగ్ని ప్రమాదం

**తప్పిన ముప్పు**

ఎల్లారెడ్డిపేట నవంబర్ 13 (ప్రజా జ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలంలోని దుమల గ్రామం లో బద్దిపడిగె మహేందర్ రెడ్డి ఇంట్లో వంట గ్యాస్ లీక్ అయ్యి వంట ఇంట్లో సామాగ్రి పూర్తిగా దగ్ధం అయ్యాయి. ఇంటి యజమాని కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి పెళ్లి శుభకార్యానికి వెళ్లారు .వారి ఇంట్లో లేని సమయంలో గ్యాస్ లీక్ అవడంతో వంటగదిలో మంటలు చెలరేగాయని మంటలు రావడాని గుర్తించిన



స్థానికులు ఇంటి యజమానికి సమాచారం ఇచ్చారు. అగ్ని ప్రమాదం సమాచారాన్ని అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం ఇవ్వడంతో వంటలు ఆర్పే వాహనంతో మంటలు ఆర్పడంతో భారీ ప్రమాదం తప్పిందని చుట్టుపక్కల ప్రమాదం తప్పిందని ప్రాణాపాయం తప్పిందని కానీ ఇంటి యజమానికి తీవ్ర నష్టం వాటిల్లని పలువురు విచారం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వైట్ కోట్ సెర్మనీ

**-ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్**

జగిత్యాల ప్రతినిధి ,నవంబర్13,(ప్రజాజ్యోతి): జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఇండక్షన్ ప్రోగ్రామ్, వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథిగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ పాల్గొని ,మొదటి సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసి విద్యార్థులను సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కు మెమెంటో అందజేసి శాలువాతో ప్రిన్సిపాల్ డా.సునీల్, సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సునీల్ , సూపరిండెంట్ డా.కృష్ణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డా. అర్చన, ప్రొఫెసర్స్ హెచ్ ఓ డి లు, మెడికల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థికి ఫీజు చెల్లించి ఔదార్యం చాటిన ఫౌండేషన్



చొప్పదండి, నవంబర్ 13(ప్రజా జ్యోతి): తండ్రిని కోల్పోయి, తల్లికి దూరం అయిన చొప్పదండి కి చెందిన మారంపల్లి విశ్వక్సేన అనే యూకేజీ విద్యార్థికి విద్యా ఫౌండేషన్ వార్షిక ఫీజు చెల్లించి ఔదార్యం చాటుకుంది. ఈ సందర్భంగా గీర్వాణి విద్యాలయం ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థికి ఫౌండేషన్ ఫీజు చెల్లించడం అభినందనీయమని అన్నారు. కష్టాల్లో ఉన్న విద్యార్థికి ఇలాంటి సహాయం అందించి, ఇకముందు కూడా తామే చదివిస్తామని ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతి, సామల వెంకటేష్, బొద్దుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు వేయాలని కోరుట్ల ఎమ్మెల్యేకు వినతిపత్రం



కోరుట్ల, నవంబర్ 13 ప్రజాజ్యోతి: కోరుట్ల పట్టణంలోని హాజీపురా ప్రాంత ప్రజలు తమ ప్రాంతంలో సీసీ రోడ్డు వేయాలంటూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి వినతిపత్రం అందజేశారు.హాజీపురా ప్రాంతంలోని ఏపీజే అబ్దుల్ కలాం రోడ్, హనుమాన్ మందిర్, మస్జిద్ -ఏ-అలీ మార్గం ద్వారా ప్రతిరోజు వందలాది ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే, ఈ రహదారి గత ఎన్నో సంవత్సరాలుగా సీసీ రహదారి లేకపోవడంతో వర్షాకాలంలో తీవ్ర బురదమయంగా మారి ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని వారు వివరించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రెండో వార్డ్ ఇంచార్జ్ వాసిక్ ఉల్రహమాన్ మాట్లాడుతూ ఈ రహదారి ద్వారా విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, వృద్ధులు, రోగులు తరచుగా ప్రయాణిస్తారు. అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా సరిగా చేరలేని పరిస్థితి నెలకొంది. పలుమార్లు మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కాలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇటీవల యుఐడిఎఫ్ పథకం ద్వారా కోరుట్ల మున్సిపాలిటీకి 18 కోట్లు 70 లక్షల నిధులు మంజూరైన నేపథ్యంలో మా ప్రాంతం రహదారి అభివృద్ధి పట్ల ప్రజల్లో కొత్త ఆశలు కలిగాయని తెలిపారు. ఈ రహదారి అత్యవసర ప్రాధాన్యతతో సీసీ రోడ్డు వేయాలంటూ ఎమ్మెల్యేను కోరారు.ఈ కార్యక్రమంలో ఎండీ మసూద్ ఆలీ, ఎండీ తహసీర్, ఆలీ మస్జిద్ సదర్ యూసుఫ్, అష్రఫ్, నవీద్, బాబా, ఇలియాజ్, మౌలానా, ఉస్మాన్, మరియు హాజీపురా ప్రాంత ప్రజలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) కోరుట్ల మండల నూతన కార్యవర్గం ఎన్నిక





కోరుట్ల నవంబర్ 13 ప్రజాజ్యోతి: కోరుట్ల మండల కేంద్రంలో బుధవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) మండల సర్వసభ్య సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి, రాష్ట్ర బాధ్యులు తూడూరి సతీష్ గౌడ్, ఎన్నికల పరిశీలకులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోరుట్ల మండల టీఆర్టీఎఫ్ అధ్యక్షుడిగా మంచికట్ల లక్ష్మీకాంతం, ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా గౌరి భూమేశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడు రావికంటి పవన్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శిగా ఫసియొద్దీన్, మహిళా ప్రతినిధిగా ఆడెపు సరళ, జిల్లా కౌన్సిలర్లు సత్యనారాయణ, తాడూరి రమేష్ బాబు, గంగుల రణధీర్, గోరుమంతుల మూర్తి, జి.శ్రీలలిత, కోరుట్ల రాజ్ కుమార్, ద్యావనపెల్లి శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల ప్రమాణస్వీకారం అనంతరం,అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మంచికట్ల లక్ష్మీకాంతం, గుండా శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) అన్నిటికంటే ముందంజలో ఉంటుందని తెలిపారు.

# జిల్లా స్థాయిలో మెరిసిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**- రాష్ట్ర స్థాయికి ఎంపిక**



కోరుట్ల, నవంబర్ 13 ప్రజాజ్యోతి: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్%-%14 బాలురు, బాలికల ఎస్జిఎఫ్ ఖో-ఖో పోటీలు నవంబర్ 11న కథలాపూర్‌లోని మాస్ట్రో హై స్కూల్‌లో నిర్వహించగా,ఈ పోటీలలో జగిత్యాల జిల్లా బాలుర ఖో-ఖో జట్టు మొదటి స్థానం, బాలికల జట్టు రెండవ స్థానం సాధించాయి.ఈ పోటీల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అల్లే నీరజ్ (బాలుర కెప్టెన్), హేమ (బాలికల కెప్టెన్) కీలక పాత్ర పోషించారు. వీరితో పాటు చార్వి కూడా అద్భుత ప్రతిభ కనబరిచి, బంగారు మరియు వెండి పతకాలు సాధించారు. వీరి ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్రస్థాయి ఎస్జిఎఫ్ గేమ్స్‌లో పాల్గొనే అవకాశం లభించింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ, కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు అల్లే నీరజ్, హేమ రాష్ట్ర స్థాయి అండర్%-%14 ఎస్జిఎఫ్ పోటీలకు ఎంపిక కావడం మా పాఠశాలకు గర్వకారణం. వారి క్రమశిక్షణ, కృషి, మరియు జట్టు స్ఫూర్తి పాఠశాల ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లాయి అని పేర్కొన్నారు.విద్యార్థుల రాష్ట్ర స్థాయి ఎంపికపై పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విద్యా రంగంతో పాటు క్రీడా మరియు సహపాఠ్య కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరుస్తూ పాఠశాలకు గర్వకారణంగా ఉంది అని తెలిపారు.

# తడిచిన ధాన్యాన్ని, కలర్ మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది


## -చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది-మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి,నవంబర్13, (ప్రజాజ్యోతి):** వడ్ల కొనుగోలుకు సంబంధించి ప్రత్యేకంగా రైతుల నుండి చివరి గింజవరకు ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో ధాన్యం కొనుగోలుకు సంబంధించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జగిత్యాల, కోరుట్ల ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, డాక్టర్ సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, రాజ గౌడ్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధాన్యం సేకరణలో మన జగిత్యాల జిల్లాకు సంబంధించి ఎంత ధాన్యాన్ని సేకరించారు అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వరి మీదనే ఎక్కువగా రైతులు ఆధార పడ్డారని, వారికి ఎటువంటి సమస్యలు రాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. గన్ని బ్యాగులు, టార్పలిన్ కవర్లు, మరియు వివిధ రకాల యంత్రాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని అధికారులను సూచించారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిచిందని, తడిచిన ధాన్యాన్ని గంటలో అరబెట్టే మిషన్ ను జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి కి సంబంధించి 3 మిషన్లను కేటాయించడం జరిగిందని, అవసరమైతే ఇంకా తెప్పిస్తామని, మరో 7 కు ప్రతిపాదనలు తయారు చేయాలని మంత్రి ఆదేశించారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యం తీసుకువచ్చి తూకం అయిన తర్వాత ధాన్యం కు సంబంధించి పూర్తి బాధ్యత ఆ సెంటర్ ఇంచార్జులు, అధికారులు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం రవాణాకు సంబంధించి మిల్లర్ల దగ్గర వాహనం ఆగిపోతే రైతుల బాధ్యత కాదని, మిల్లర్ల బాధ్యత అని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో క్లస్టర్ అధికారులు, జిల్లా అధికారులు, ఆర్డీఓలు, అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రతి రోజు సెంటర్లను సందర్శించాలని, సెంటర్లలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ప్రతి రోజు అధికారులతో పర్యవేక్షణ చేయాలనీ కోరారు.

సింగిల్ విండో ఛైర్మన్లను రైతులచే ఎన్నుకోబడతారు కావున వారికి రైతుల సమస్యల గురించి అవగాహన ఉంటుందని, ప్రభుత్వం సానుకూలంగా ఉండి ఛైర్మన్ పదవి కాలం పొడిగించిందని, ప్రతి సెంటర్ వద్ద సింగిల్ విండో చైర్మన్ లు ఉండే విధంగా చూడాలని కోరారు. సమస్యలకు తావు లేకుండా గ్రౌండ్ లెవల్ లో రైతుల పక్షాన ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.అకాల వర్షాల వల్ల ధాన్యాన్ని కొనుగోలు చేయడం ఆలస్యం జరిగిందని, తడిచిన ధాన్యాన్ని, కలర్ మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే విధంగా అధికారులు, నిర్వాహకులు, మిల్లర్లు, రవాణా కాంట్రాక్టర్లు అందరూ సమన్వయంతో ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోళ్లను విజయవంతం చేయాలని కోరారు. మళ్ళీ 15 రోజుల్లో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయాలనీ అంతలోపు ఇప్పటి వరకు ఎదురైనా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. మార్క్ ఫెడ్ అధికారులతో సమీక్షించి మొక్కజొన్న రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా మంత్రిగా నిత్యం అందరికీ అందుబాటులో ఉంటానని అందరు కలిసి సమన్వయం తో పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఈ సీజన్ లో 6 లక్షల వరకు ధాన్యం రావచ్చు అని అంచనా వేయడం జరిగింది, కానీ వర్షాల వల్ల సుమారు 4 నుండి నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల రావచ్చని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు మొత్తం జిల్లాలు 436 సెంటర్లకు గాను 394 ప్రారంభం అయ్యాయని తెలిపారు. 56 కోట్ల రూపాయల విలువ గల ధాన్యం కొనుగోలుకు సంబంధించి 28 కోట్ల రూపాయల విలువ వరకు రైతుల వివరాలను నమోదు చేయడం జరిగిందని, ఇప్పటికే 7 కోట్ల రూపాయాలలను రైతుల ఖాతాలో జమ చేశామని తెలిపారు. ప్రతి మండలానికి స్పెషల్ ఆఫీసర్ తో పాటు క్లస్టర్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించామని వారు రైతుల వివరాల నమోదును పర్యవేక్షిస్తారని తెలిపారు. ధాన్యం 40 శాతం హార్వెస్టింగ్ జరిగి కల్లాలోకి వచ్చిందని, డిసెంబర్ 2 వ వారం లోగా కటింగ్స్ పూర్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు వారి వివరాలను వెంటనే నమోదు చేస్తే నగదు తొందరగా 24-48 గంటల్లో వారి బ్యాంకు ఖాతాలలో జమ చేసే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి. రోజు రోజుకు ధాన్యం సేకరణ ను పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ట్రాన్స్ పోర్ట్ యజమానులు వాహనాల సంఖ్య పెంచాలని, మిల్లర్లు ఆన్ లోడింగ్ త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు.మొత్తంగా 436 సెంటర్లకు గాను 299 సెంటర్లు ప్యాక్స్, 136 సెంటర్లు ఐ.కె.పి., 1 సెంటర్ మెప్మా ఆధ్వర్యంలో లో ఏర్పాటు చేయడం జరిగింది.ప్యాక్స్ కి సంబంధించి 299 సెంటర్లలో గ్రేడ్- ఏ కి సంబంధించి 1 లక్షా 34 వేల 940 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, 1280 క్వింటాళ్ల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. 136 ఐ.కె.పి. సెంటర్లలో 6 లక్షల క్వింటాళ్ల ధాన్యానికి గాను ఒక లక్ష 60 వేల ధాన్యానికి మాయిశ్చరైజేషన్ జరిగి లక్ష క్వింటాళ్ల వరకు నగదును రైతులఖాతాలలో జమ చేశామన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల, మెట్ పల్లి ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు, క్లస్టర్ అధికారులు, ప్యాక్స్ చైర్మన్ లు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు, ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు బీఆర్ఎస్ నేత 'చెల్మెడ ' దీవెనలు



**వేములవాడ, నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** వేములవాడ నియోజకవర్గ పరిధిలో గురువారం జరిగిన వివాహ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చెల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. వేములవాడలోని భీమేశ్వర గార్డెన్ లో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ కుమారుడి వివాహ వేడుకకు హాజరై, నూతన వధూ వరులను ఆశీర్వదించారు. మొదటి బైపాస్ రహదారిలోని హరిహర ఫంక్షన్ హాల్లో జరిగిన వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త లింగంపల్లి రాములు కుమారుడి వివాహ వేడుకకు హాజరై, వారి వైవాహిక జీవితం నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట పట్టణ మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నరాల శేఖర్, గోలి మహేష్, నాయకులు రామారావు, నీరటి మల్లేశం, వాసాల శ్రీనివాస్, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, నాయకులు పెంద్యాల తిరుపతి, పెంద్యాల శంకర్, అంజనీ కుమార్, పొత్తూరి జనార్ధన్, గసికంటి తిరుపతి, సముద్రాల దేవరాజు, షఫీ, ఊరడి బాపురెడ్డి తదితరులు ఉన్నారు.

# జీవ ఎరువులు సద్వినియోగం చేసుకోవాలి

## -ఏ.ఓ యోగిత

**కథలాపూర్, నవంబర్ 13(ప్రజాజ్యోతి):** కథలాపూర్ మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులకు జీవ ఎరువులను అందిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి యోగిత గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పంట పొలాల్లో వైరస్, తెగుళ్లు వస్తున్నందున రైతులు జీవ ఎరువులను వాడాలని సూచించారు. భూసార అభివృద్ధి, పంట పెరుగుదలకు కావలసిన పోషకాలు అందించడం కోసం భాస్వరాన్ని కరిగించే బయోఫెర్టిలైజర్(జీవ ఎరువు) ఫాస్పేట్ సాల్యుబలైజింగ్ బ్యాక్టీరియా (పి ఎస్ బి)ని కథలాపూర్ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచినట్లు అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# న్యాయవాదిపై పోలీసుల దాడి హేయమైన చర్య

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

### కోర్టు ముందు న్యాయవాదుల నిరసన



**వేములవాడ, నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** న్యాయవాదిపై పోలీసుల దాడిని వేములవాడ బార్ అసోసియేషన్ ఖండించారు. గురువారం వేములవాడ కోర్టు ప్రధాన ద్వారం ముందు విధులను బహిష్కరించి, నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ వృత్తి ధర్మంలో భాగంగా ఈ నెల 12న నిర్మల్ కోర్టులో విధులు నిర్వర్తిస్తున్న న్యాయవాది పి అనిల్ కుమార్ పై అక్కడి సీఐ కృష్ణ, ఎస్సైలు సంజీవ్, అశోక్ లు, వారి సిబ్బంది విధులను అడ్డుకోవడమే కాకుండా ఆయన వాహనాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. న్యాయవాదిపై దాడికి పాల్పడిన పోలీసులను ప్రభుత్వం సస్పెండ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, నాగుల సత్యనారాయణ నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్,పొత్తూరు అనిల్ కుమార్,విద్యాసాగర్ రావు పురుషోత్తం, పిట్టల మనోహర్, కటకం జనార్దన్, గోపికృష్ణ, వెంట రాజు, పర్లపెల్లి అంజయ్య, బొజ్జ మహేందర్, మహిళ న్యాయవాదులు తదితరులున్నారు.

# విద్యార్థులకు క్రీడల ప్రోత్సాహకం ఎంతో అవసరం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

### శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్పోర్ట్స్ మీట్ వేడుకలు



**వేములవాడ, నవంబర్ 13, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం డాక్టర్ బిఎస్ రావు జ్ఞాపకార్థం విద్యార్థులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు పిల్లలకి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ చిన్ననాటి జ్ఞాపకాలు పిల్లలతో పంచుకున్నారు. అనంతరం కరీంనగర్ చైతన్య ఏజీఎం ముద్రకోల రాజు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో పిల్లల్లో మానసిక, శారీరకంగా ప్రయోజనం లభిస్తుందని అన్నారు. పిల్లల ఆహారంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, అకాడమిక్ కోఆర్డినేటర్స్ ప్రవీణ్, మమతా రెడ్డి, మిర్యాల మమత, ప్రిన్సిపాల్ సుదేష్ కుమారి, లీలావతి, ఇంచార్జిలు అంజయ్య, అరుణ్, రజిత, ప్రవళిక, యశస్విని, హరిష్, పీఈటి సుధాకర్, తిరుపతి, మారుతి, కవిత, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆకునూరి సుధీర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన

# కాంగ్రెస్ సీనియర్ నాయకులు “అల్ఫోర్స్” నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్ నవంబర్ 13(ప్రజాజ్యోతి)**
ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని మరియు నిర్ణయాత్మకమైనదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు “అల్ఫోర్స్” డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ లోని 45వ డివిజన్లో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉచిత ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని మరియు ఇది వారి ప్రాథమిక కర్తవ్యం అని గుర్తు చేశారు. ఓటు ద్వారా ప్రభుత్వం ఏర్పడుతుందని మరియు ఆ ప్రభుత్వం ద్వారా ప్రజలకు కావలసిన వసతులను కల్పించబడతాయని తెలిపారు అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత దేశంలో ఓటు హక్కుకు చాలా విలువ.. ప్రత్యేకత ఉన్నదని మరియు ఓటరును చాలా గొప్పగా పరిగణించబడతారని గుర్తు చేశారు. 18 సంవత్సరాలు నిండిన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయించుకోవాలని మరియు ప్రతిష్టాత్మకమైన ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకొని పౌరునిగా బాధ్యతలను చక్కగా నిర్వర్తించాలని సూచించారు. ఓటు హక్కు పొందిన వారు ప్రభుత్వాన్ని ప్రభావితం చేయవచ్చని మరియు ప్రజలకు వసతులు కల్పించడానికి ఈ ఓటు హక్కు చాలా ఉపయోగపడుతుందని తెలుపుతూ ప్రతి పౌరుడు ఓటు హక్కును సక్రమంగా ఎటువంటి ప్రలోభాలకు ఆకర్షితులు కాకుండా సరైన రీతిలో వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి, ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ శ్రావణ్ నాయక్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వాసు, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ అభిలాష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు, తాళ్లపల్లి శ్రీకాంత్, రాహుల్, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్, ఆశీష్ గౌడ్, ప్రవీణ్ అంజన్ స్వామి, అజీత్ పండిత్, మహమ్మద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యశాల కార్మికులకు పెండింగ్ వేతనాలువెంటనే ఇవ్వాలి

### బండారి శేఖర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు

**కరీంనగర్ టౌన్ నవంబర్ 13( ప్రజా జ్యోతి)**
కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్ మరియు ప్లంబర్ కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వ హాస్పటల్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో హాస్పటల్ సూపరింటెండెంట్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులు గత రెండు నెలలుగా జీతాలు రావడం లేదని పెండింగ్లో ఉన్న జీతాలు ఆదివారం లోపు ఇవ్వాలని లేదంటే జిల్లా కలెక్టరెట్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రతి రెండు నెలకొకసారి ఏదో ఒక రూపంలో ఆందోళనలు, వినతిపత్రాలు జీతాల కోసం ఇవ్వావలసి వస్తున్నది ఆవేదన వ్యక్తం చేశారు. ఏజిల్ కాంట్రాక్టు యాజమాన్యం కార్మికులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అన్నారు. జీతాలు ఇవ్వమని అడిగితే ప్రభుత్వం నుండి బడ్జెట్ రావడం లేదని ప్రతిసారి చెప్పుచున్నారు. మాకు 540 బెట్లకు రావలసిన బిల్లు 330 బెడ్లకే బిల్లు వస్తున్నది. దీనివల్ల మేము జీతం ఇవ్వలేకపోతున్నామని ఏజిల్ సంస్థ యాజమన్యాం చెప్పుచున్నారు. ఇది గత రెండు సంవత్సరాలుగా సమస్య కొనసాగుతున్నదని సమస్య మాత్రం పరిస్కారం కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం నుండి ప్రభుత్వ హాస్పిటల్స్ వర్కర్స్ %డ% ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యములో పెండింగ్ జీతాల కోసం అనేకసార్లు ఆందోళనలు, మూడు సార్లు సమ్మెలు నిర్వహించాము. ప్రతినెల జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అనేకసార్లు అధికార్లు, కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకవెళ్ళిన సమస్య పరిష్కారం కావడం



లేదని విమర్శించారు. దీనికి ప్రధానకారణం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి 542 బెడ్లకు రావలసిన బిల్లు, కేవలం 332 బెడ్లకు మాత్రమే బిల్లు వస్తున్నదని కాంట్రాక్టర్ చెప్పుచున్నారు. ఈ సమస్యపై యూనియన్ గా మేము నాలుగు సార్లు హైదరాబాద్ లోని డిఎంఇ కలిసి సమస్యను విన్నవించడం జరిగింది. దాదాపు రెండు సార్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డిఎంఇ వద్దకు వెళ్ళడం జరిగింది. అనేక పోరాటాల ఫలితంగా చివరికి కరీంనగర్ ప్రభుత్వ హాస్పిటల్కు 500 బెడ్లకు సాంక్షన్ చేస్తూ జీవో నెం. 694, హెచ్ఎం%డ%ఎఫ్ఎబ్ల్యు (సి1) డిపార్టుమెంట్, తేది 29-11-2024 రోజున ఇవ్వడం జరిగింది. కాని మళ్ళీ బిల్లు మాత్రం 332 బెడ్లకు మాత్రమే బిల్లు సాంక్షన్ చేస్తున్నారు. కాంట్రాక్టర్ మాత్రం ఈ సమస్యపై పట్టించుకోవడం లేదు. దీని ఫలితంగా కార్మికులకు జీతాలు. రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రెగ్యులర్గా జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి.అరుణ్, రాజు, నరేష్, రాజయ్య, వేణు,. శేఖర్, అరుణ , రాజేశ్వరి, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎస్ఏ ఉద్యోగుల తొలగింపు

## ఉత్తర్వులు అప్రజాస్వామికం

### ఎల్లారెడ్డిపేట జేఏసీ నాయకులకు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**ఎల్లారెడ్డిపేట నవంబర్ 13( ప్రజా జ్యోతి)**
నిన్నటి రోజున నాగర్ కర్నూలు జిల్లా లో పెద్దకొత్తపల్లి మండలం విద్యార్థి ఆటో బోల్తా పడి చనిపోయిన సంఘటన సంబంధం లేకున్నా ఎం ఆర్ సి సిబ్బందిపై వేటు వేయడానికి తగదని నిరసిస్తూ గురువారం రోజున మండల వనరుల కేంద్రం ఎల్లారెడ్డిపేట లో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం




రాష్ట్ర పిలుపు మేరకు ఎల్లారెడ్డిపేట లో మానవ వనరుల కేంద్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు కోడిముంజ రాజు , జల్లి చంద్రయ్య రమేష్ , రోషిని , దాసరి లావణ్య ,ఏదునూరి శ్రీనివాస్ ఉపేందర్ నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు .కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే విధులకు తీసుకోవాలని వారు అధికారులను డిమాండ్ చేశారు.

## చలో కామారెడ్డి..బిసి ఆక్రోశసభ పోస్టర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, నవంబర్13 (ప్రజాజ్యోతి):**



కామారెడ్డిలో నిర్వహించే %దీజ% ఆక్రోశ సభ పోస్టర్ గురువారం జమ్మికుంట పట్టణంలో ఎస్సీ ఎస్టీ బీసీ జాక్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ చందు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ..42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయుటకు 9వ షెడ్యూల్లో చేర్చాలని కామారెడ్డి డిక్లరేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కామారెడ్డిలో జరగబోయే బీసీ ఆక్రోశ సభ లో నియోజకవర్గ బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు విద్యావంతులు మేధావులు నాయకులు విద్యార్థులు మహిళలు రాజకీయ పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి లో ఈనెల 15న 42 శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి నిర్వహించే బీసీ ఆక్రోశ సభ కి నియోజకవర్గ బిసిలు, మద్దతుగా ఎస్సీ ఎస్టీ లు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల జాక్ అధ్యక్షుడు వీరన్నా, మైనార్టీ అధ్యక్షుడు రహమాన్, మండల కమిటీ సభ్యులు తిరుపతి, సందీప్, రవికిరణ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయికి సెయింట్ జార్జ్ విద్యార్థి





**కరీంనగర్ టౌన్, నవంబర్ 13( ప్రజాజ్యోతి)**
కరీంనగర్ లో బుధవారం జరిగిన రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్. డిస్కస్ త్రో పోటీలలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థి రిషికేష్ కరీంనగర్ జట్టు తరపున పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ రిషికేశ్ ని పి.ఈ.టిని తల్లిదండ్రులను అభినందించారు. ఈనెల 13, 14న జరుగనున్న రాష్ట్ర స్థాయిలో అద్భుతంగా రాణించి జాతీయ స్థాయికి ఎంపికై పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు కాంక్రీట్తో భారం

### కాంక్రీట్కు అధిక రేటును వసూలు చేస్తున్న యజమాన్యం

**సుల్తానాబాద్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ ప్రభుత్వం పేదలకు గృహ కలను నిజం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇప్పుడు క్వారీ యజమానుల లాభదాయక వ్యాపారంగా మారిపోయింది. మండలంలోని తొగర్రాయి, కోమండ్లపల్లి పరిసర ప్రాంతాల క్రషర్ యజమానులు కాంక్రీట్ రేట్లను భారీగా పెంచి లబ్ధిదారులపై భారాన్ని మోపుతున్నారు. ఇంతకుముందు ఒక్క ట్రిప్ కాంక్రీట్ ధర ?2500 నుంచి ?3000 వరకు ఉండేది. కానీ ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఒక్క ట్రిప్కు 5000 వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇతర సామగ్రి ధరలతోనే కష్టపడుతుండగా, కాంక్రీట్ రేట్లు పెరగడం వల్ల మరింతగా నలుగుతున్నారు.ఇదే కాదు, కొంతమంది క్వారీ యజమానులు ప్రభుత్వానికి కట్టాల్సిన రాయల్టీని కూడా సక్రమంగా చెల్లించడం లేదని సమాచారం. అధికారులకు తక్కువ రాయల్టీ చూపించి, వాస్తవానికి ఎక్కువ ఉత్పత్తి చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఒకవైపు ప్రజలపై అధిక రేట్లతో దందా కొనసాగిస్తూనే, మరోవైపు ప్రభుత్వాన్ని కూడా మోసం చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం పేదల కోసం ఇళ్లు కడుతుంది. కానీ ఈ క్వారీ యజమానులు మాత్రం పేదల నోటినుంచి అన్నం తీయడమే కాకుండా, ప్రభుత్వాన్నీ మోసం చేస్తున్నారు. అధికారులు ఇంత జరుగుతుంటే ఎందుకు కళ్లుమూసి చూస్తున్నారు?” అని ప్రశ్నిస్తున్నారు.ప్రజలు ఈ దందాపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, పర్మిషన్ లేకుండా నడుస్తున్న క్వారీలు, తక్కువ రాయల్టీ కట్టుతున్న యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.